జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 6-08-2024 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 91 పేజీలు: 8 వెల: రూ.7



# ప్రమాదాలకు.. హైవే..

*** జాతీయ రహదారిలో వేర్వేరుచోట్ల ప్రమాదాలు * హైవే రక్తసిక్తం**
*** ఇద్దరు మృతి, పలువురికి గాయాలు * హైవేపై కానరాని పోలీస్ పెట్రోలింగ్**

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 5 (వార్త):** శ్రీకాకుళం జాతీయ రహదారిపై సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా, మరో ఐదుగురికి గాయాలయ్యాయి. ఒడిశా రాష్ట్రం గారబంద నుంచి నిమ్మాడ వెళుతున్న కారు జాతీయ రహదారి కొత్తపేటకు సమీపంలో అదుపు తప్పి నరసన్నపేట వైపు వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ముఖేష్ తలకు గాయాలయ్యాయి. ఎచ్చెర్ల మండల కాంప్లెక్స్ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చిలకపాలెం గ్రామానికి చెందిన డొంక యశ్వంత్‌కుమార్ (32) మృతి చెందాడు. సోమవారం వేకువ జామున కాంప్లెక్స్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా శ్రీకాకుళం నుంచి విశాఖ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మృతి చెందాడు. అలాగే రణస్థలం మండలం పతివాడపాలెం జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారి జామున గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. సంతబొమ్మాళి మండలం ఆకుల సత్య వరం గ్రామానికి చెందిన వై.నీలకంఠం, బృందావనం గ్రామానికి చెందిన బి.ప్రసాద్ ద్విచక్రవాహనంపై వస్తుండగా కోటబొమ్మాళి పెద్ద చెరువు సమీపంలో తర్లిపేట గ్రామానికి చెందిన టి.సింహాచలం, జి.కృష్ణారావు ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి ఢీకొట్టారు. దీంతో ఈముగ్గురికి గాయాలయ్యాయి. వాహనాలు అతివేగంతో ప్రయాణించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీసులు ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ పెట్రోలింగ్ నిఘా పెడితే ప్రమాదాలను కొంతమేరకైనా నివారించవచ్చని పలువురు పేర్కొంటున్నారు.




# ఇది మూడోసారి

*** సత్యసాయి హైస్కూల్ బస్సు బోల్తా * 20 విద్యార్థులకు గాయాలు * మొక్కుబడి తనిఖీలు చేస్తున్న రవాణా శాఖ అధికారులు * ఇదే స్కూల్ నుంచి వరుసగా మూడో సారి ప్రమాదం * ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు * నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం**

**ఇచ్ఛాపురం, ఆగస్టు 5(వార్త):** ఒకే స్కూల్‌కు చెందిన బస్సు ఇప్పటి వరకూ మూడుసార్లు బోల్తా పడింది. తక్కువ జీతానికి వస్తారని వయోపరిమితి దాటిన వారిని, లైసెన్సు లేనివారిని, సరిగా డ్రైవింగ్ తెలియని వారిని, జూనియర్లను పనిలో పెట్టడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోంది. తమ పిల్లల ప్రాణాలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖాధికారులు కూడా ఆ బస్సుకు సంబంధించి ఫిట్‌నెస్ ఉందా లేదా అనేది పరిశీలించిన దాఖలాలు కూడా లేవు. ఒకవేళ చేసినా అది కూడా మొక్కుబడిగానే.. అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## సత్యసాయి బస్సు బోల్తా..

మండపల్లి పంచాయతీ ఎం.తోటూరు గ్రామానికి చెందిన సత్యసాయి హైస్కూల్ బస్సు సోమవారం ఉదయం బోల్తా పడింది. ఒడిశా జట్టి పద్ర గ్రామం నుంచి స్కూలు విద్యార్థులను తీసుకువస్తుండగా సువాని మలుపు వద్ద బస్సు బోల్తా పడింది. డ్రైవర్ వెంటనే పరారయ్యారు. బస్సులో ఉన్న సుమారు 20 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. స్థానికులు ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. తమ పిల్లలకు ఏమైందోనని భయందోళన వ్యక్తం చేశారు. చిన్నచిన్న గాయాలకే పరిమితమవ్వడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. చిన్నారులను ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బలివడా ప్రకాష్ పట్నాయకులు పరామర్శించారు.

## నిబంధనలు పాటించని యాజమాన్యం..

ప్రతి ఏడాది స్కూల్స్ తెరిచే సమయంలో ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ పరీక్షలను రవాణా శాఖాధికారులచే చేయాల్సివుంది. ఆ నిబంధనలన్నీ ప్రైవేట్ స్కూల్స్ గాలికి వదిలేశాయి. రవాణా శాఖ అధికారులు కూడా మొక్కుబడి తనిఖీలతో చూసీచూడనట్టుగా ఉండడంతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. సత్యసాయి స్కూల్‌కు చెందిన బస్సులే ఇప్పటి వరకూ మూడుసార్లు ప్రమాదాలకు గురయ్యాయి.



# దొంగలు.. బాబోయ్.. దొంగలు

*** టెక్కలి, ఇచ్ఛాపురం, ఎల్ఎన్‌పేటలో చోరీ * సీసీ కెమెరా లైన్లు కట్ చేసి దొంగతనం * పోలీసు సిబ్బంది కొరతతో కొరవడిన నిఘా* మొక్కుబడిగా బీట్లు* రాత్రివేళలో మోగని పోలీస్ వాహనాల సైరన్ * నిఘా లేకపోవడంతో రెచ్చిపోతున్న చోరులు**

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 5 (వార్త):** జిల్లాలోని పోలీసు స్టేషన్లలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీంతో రాత్రివేళ నిఘా పూర్తిస్థాయిలో జరగడం లేదు. ఏదో అరకొర గానే పోలీసులు రాత్రివేళ బీట్ నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ వాహనాల ద్వారా పోలీసులు సైరన్ మోగిస్తూ పట్టణాల్లో పెట్రోలింగ్ చేసేవారు. ప్రస్తుతం అది కానరావడం లేదు. పోలీసుల నిఘా లేకపోవడంతో దొంగలు పేట్రేగిపోతు న్నారు. సీసీ కెమెరాల లైన్లను తొలగించి మరీ దోపిడీకి పాల్పడుతున్నారు. ఆదివారం రాత్రి జిల్లాలో వరుస చోరీలు జరిగాయి. టెక్కలిలోని ఇందిరాగాంధీ కూడలి వద్ద దొంగలు రెండు చోట్ల చోరీకి పాల్పడ్డారు. మహావీర్ ఫొటో స్టూడియో, ఎస్ఎంఆర్ హోటళ్లకు వెనుకవైపు డోర్లు తొలగించి లోపలికి వెళ్లారు. ఈ దుకా ణాల్లో ఉన్న సీసీ కెమెరాల లైన్లను కట్ చేసి దొరికిన కాడికి దోచుకున్నారు. ఇచ్ఛాపురం పట్టణ పరిధి స్వేచ్ఛానగర్‌లో నివాసముంటున్న మండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ ఇంట్లోను దొంగలు పడ్డారు. ప్రకాష్ మాస్టారు పిల్లలు విశాఖపట్నంలో చదువుతున్నారు. శనివారం రాత్రి వైజాగ్ వెళ్లిన ప్రకాష్ సోమవారం ఉదయానికి ఇంటికి చేరుకున్నారు. తలుపుల తాళాలు తీసి లోపలికి వెళ్లే సరికి వెనుక వైపున ఉన్న కిటికీలను తొలగించి ఉండడం, బీరువా పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. వెంటనే ఇచ్ఛాపురం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. వెంటనే క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. అలాగే ఎల్ఎన్‌పేట మండలంలోని చొర్లంగి గ్రామ శివాలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజామునే స్వామిని దర్శించుకునేందుకు వస్తారన్న ఉద్దేశంతో ఆలయాన్ని శుభ్ర పరిచేందుకు వెళ్లగా హుండీ తాళం పగులగొట్టి ఉండడాన్ని అర్చకులు గుర్తించారు. హుండీలోని నగదు చోరీకి గురైనట్టు గుర్తించి స్థానికులకు సమాచారం అందించారు. చోరీ విషయాన్ని తెలుసుకున్న సరుబుజ్జిలి ఎస్ఐ బి.నిహార్ క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక





## నరసన్నపేటలో పందుల బెడద

**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** నరసన్నపేట మండల కేంద్రంలో పందుల స్వైరవిహారంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం కావడంతో పందుల ద్వారా పలు వ్యాధులు సంక్రమించే పరిస్థితులు కనిపిస్తున్నాయంటూ వాపోయారు. సోమవారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని స్థానిక కామేశ్వరి నగర వద్ద పందుల గుంపు ఒక్కసారిగా రహదారుల పైకి రావటంతో స్థానికులు పరుగులు తీశారు. దీంతో పాటుగా దుర్గంధం వెదజల్లడంతో మరింత అవస్థలు పడుతున్నారు.

### గిరిజన ప్రాంతాల్లో
# మౌలిక వసతులు కల్పిస్తాం

*** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**మందస, ఆగస్టు 5 (వార్త):** గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్టు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. మందస మండలం సాబకోట పంచాయతీలోని బలియాసాయి గ్రామానికి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శిరీష శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గత వైసీపీ పాలనలో గిరిజన ప్రాంతాలు పూర్తిగా నిరాదరణకు గురయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన రోడ్లకు కనీసం వైసీపీ ప్రభుత్వం ప్యాచ్ వర్క్ చేయలేదని ఎద్దేవా చేశారు. గిరిజనుల అభ్యున్నతికి వినియోగించాల్సిన సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు భావన దుర్యోధన, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, ఐటీడీఏ డీఈ వంగపండు శ్రీనివాసరావు, రాజాన మహేశ్, తమిరియా భాస్కరరావు, దేవరశెట్టి మార్కండేయులు, లబ్బ రుద్రయ్య, ఔగాన ఈశ్వరరావు, చింతాడ లక్ష్మీనారాయణ, మద్ది సురేష్, చౌదరి మురళీ, యానాది వాసుదేవు, కొత్ర వైకుంఠరావు, ఏర్పుల జోగారావు, సవర ధర్మారావు, మురళీ, రాజు జనసేన మండల అద్యక్షుడు కుప్పాయి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



## మీకోసం సద్వినియోగం చేసుకోవాలి

**మందస, ఆగస్టు 5 (వార్త):** మందస మండల రెవెన్యూ కార్యాయలంలో నిర్వహించే మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించి, ఆయా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం ఏఓ బూరగాన రుష్యేశ్వరరావు, ఏపీఓ బీవీ హరికృష్ణ, ఏపీఎం గొడబ ప్రసాదరావు, మండల సర్వేయర్ కోడ మోహనరావు, పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రావిపాడులో పరుగు పోటీ



**జలుమూరు, ఆగస్టు 5 (వార్త):** రావిపాడు గ్రామంలో యూటర్న్ ఫిజికల్ అకాడమీ కోచ్ సబ్బి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పరుగు పోటీలు నిర్వహంచారు. 100 మందికి పైగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు, రావిపాడు ఎంపీటీసీ ప్రతినిధి గుండ రామకృష్ణ, యువత గొల్లంగి సత్యనారాయణ, ముత్తా కుమార్ పాల్గొన్నారు.



## పథకాలపై అవగాహన అవసరం

**టెక్కలి, ఆగస్టు5 (వార్త):** మానసిక వికలాంగుల కోసం రూపొందించబడిన పథకాలపై వారి తల్లిదండ్రులు, సంరక్షకులు అవగాహన కలిగి వుండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి మల్ల అన్నారు. సోమవారం టెక్కలి పట్టణంలో సహిత (భవిత) విద్యా కేంద్రంలో మానసిక అనారోగ్యవంతులు, మానసిక వికలాంగులు వారి యొక్క తల్లిదండ్రులు సంరక్షకులతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ సాధారణ పౌరులతో పాటు మానసిక వికలాంగులకు కూడా రాజ్యాంగంలో సమాన హక్కులు కలిపించబడ్డాయని తెలిపారు. మానసిక అనారోగ్యవంతులను మానసిక వికలాంగులను మానసిక వైద్యశాలల్లో, మానసిక వృద్ధాశ్రమాలలో చేర్పించి వారికి సరైన వైద్యం అందించాలని వారి తల్లితండ్రులు, సంరక్షకులకు సూచించారు. అలాగే మానసిక అనారోగ్యవంతులకు మానసిక వికలాంగులకు న్యాయ సేవాధికార సంస్థలు అందిస్తున్న సేవలపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో టెక్కలి కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డి.వి.వేకానంద, టెక్కలి ఎంఈఓ-1 డి.తులసీరావు, ఎంఈఓ-2 డి. చిన్నారావు, సహిత (భవిత) విద్యా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీముఖలింగేశ్వరునికి
# ఇత్తడి కవచం వితరణ



**జలుమూరు, ఆగస్టు5 (వార్త):** శ్రీముఖలింగంలో కొలువైన శ్రీముఖలింగేశ్వర స్వామి గర్భ గుడిలో ఉన్న గోలంకు ఇత్తడి కవచం వితరణగా అందజేశారు. సోమవారం విజయనగరం జిల్లాకు చెందిన ఎడ్ల పైడిరాజు దంపతులు కటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసి వెండి కవచాన్ని గోలానికి అలంకరించారు. ఈ గోలేముకు విశేష ప్రతిష్ట ఉండడంతో వితరణ చేశామని వారు తెలిపారు. అనంతరం గోలంలో నిండుగా బియ్యాన్ని నింపి పూజలు నిర్వహించారు.

## ముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న శివ స్వాములు

శ్రీముఖలింగేశ్వరస్వామిని శివ స్వాములు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం రాయఘడ, పర్లాకిమిడి తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన వీరు వంశధార నదిలో స్నానం ఆచరించారు. నదీజలాలను కావిడితో ఆలయానికి వచ్చి స్వామివారికి అభిషేకం చేశారు.



## గర్భిణీలకు పౌష్టికాహారం అవసరం



**పోలాకి, ఆగస్టు 5 (వార్త):** గర్భిణీలకు సమయానికి పౌష్టిక ఆహారంతో పాటు సరైన విశ్రాంతి కూడా అవసరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. సోమవారం పోలాకి మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వైద్య సహాయం పొందుతూ ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక ఆహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెల 9వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా ఉండవచ్చని తెలిపారు.

## పెద్దపేటవీధిలో తల్లిపాల వారోత్సవం

**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న బిడ్డకు తల్లులు జన్మను ఇవ్వాలని ఎంఎల్ హెచ్పి యమున, సూపర్వైజర్ తులసి తెలిపారు. సోమవారం నరసన్నపేట పట్టణంలోని స్థానిక పెద్దపేట వీధి వద్ద అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను కార్యకర్త పుణ్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పౌష్టిక ఆహారం తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పీసా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# విద్యాలయానికి మిలీనియం మిత్రుల సాయం

**మందస, ఆగస్టు 5 (వార్త):** మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునః నిర్మాణానికి పూర్వ విద్యార్థులు, దాతల విరాళాలు కొనసాగుతున్నాయి. 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాల బాగు చేయడానికి మిలీనియం మిత్రులు ముందుకు వచ్చారు. 1999-2000లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మిలీనియం మిత్రులు అనే ఒక సంఘం ఏర్పాటు చేసి, పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్నారు. ఈ పూర్వ విద్యార్థులు మిలీనియం మిత్రులు పేరుతో లక్షా ఎనిమిది వేల ఐదు వందల ఒక్క రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ చెక్కును సంఘం ఉపాధ్యక్షుడు ఇప్పిలి కేశవరావు(చిట్టి), ప్రధానకార్యదర్శి కె.సీతారామశర్మ, సహకార్యదర్శి సింహాచలపతి, కోశాధికారి శిష్టు సోమనాథ్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పట్నాయక్, వడ్డీ గోపాలకృష్ణ, మామిడి కోదండరావు, ఎం.నీలకంఠం, అంకం ఆనందరావులకు అందజేశారు. కార్యక్రమంలో 1995-2000 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. మిలీనియం మిత్రులకు మిలీనియం మిత్రుల ఉదారతను స్థానికులు అభినందించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జంగిల్ క్లియరెన్స్ చేపట్టండి

**జలుమూరు ఆగస్టు 5 (వార్త):**ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగ ప్రధాన రహదారిపై చల్లవానిపేట సమీపంలో భారీగా పొదలు పెరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం సమయంలో ప్రయాణమంటే భయమేస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని వారు కోరుతున్నారు.

# త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలి

### *జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు *172 అర్జీలు స్వీకరణ



**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 5 (వార్త):** ప్రజలు సంతృప్తి చెందేలా, త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి ఎం. అప్పారావు అన్నారు. సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మీకోసం కార్యక్రమం జిల్లా రెవిన్యూ అధికారి అధ్యక్షతన జరిగింది. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 172 అర్జీలను స్వీకరించిన ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావుతో పాటు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకట్రామన్, సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ జయప్రకాష్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి కి అర్జీలు సమర్పించారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమం డిసిహెచ్ఎస్ డా రాజ్యలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ, డ్వామా, విద్యాశాఖ, విద్యుత్తు, ల్యాండ్ సర్వే, పోలీస్, ఉద్యానవన వివిధ శాఖల ద్వితీయ శ్రేణి అధికారులు పాల్గొన్నారు.



## ఎస్పీ కార్యాలయంలో 50 ఫిర్యాదుల స్వీకరణ

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జి.ప్రేమ్ కాజల్ ప్రజలు నుంచి 50 మంది అర్జీ దారులు ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులు అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కుటుంబ తగాదాలు 5, ఆస్తి, తగాదాలపై 12, పౌరా సంబంధాలపై 8, మోసపూరితమైనవి 5, సైబర్ నేరాలపై 1, పాతవి 4, ఇతరత్రా అంశాలపై 15 స్వీకరించారు.



## కుష్టు వ్యాధి నివారణ చర్యలపై దృష్టి సారించండి

**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** రాష్ట్ర వైద్య శాఖ ఆదేశాల మేరకు కుష్టు వ్యాధి నివారణ పూర్తిస్థాయిలో జరగాలని అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి తాడేలా శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. సోమవారం మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి నివారణ సర్వేపై ఆయన సమీక్ష నిర్వహించారు. సర్వేను ఈనెల 8వరకు కొనసాగించాలని ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాల్లో సుమారు 83 మంది బాధితులను గుర్తించామని ఆయన స్పష్టం చేశారు.

## ఎల్సీడీసీ సర్వేను పూర్తి చేయాలి



**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎల్సీడీసీ సర్వే సకాలంలో పూర్తి చేయాలని అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీకాంత్ సూచించారు. సోమవారం ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు 83 శాతం సర్వే పూర్తయిందని మిగతా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, వైద్యులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆహ్వాన పత్రం ఆవిష్కరణ



**జలుమూరు, ఆగస్టు5 (వార్త):** మాకివలస ఆదివాసీల భూసమస్య పరిష్కారం కోసం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 12న నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం సారవకోటలో ఆవిష్కరించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి మాట్లాడుతూ ఈ నిరసన కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆదివాసీలకు పౌర, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రాజకీయ పార్టీలు అండగా నిలవాలని కోరారు. ఓన సత్యనారాయణ గుప్త ఆదివాసీలకు నిలువు నీడ లేకుండా చేస్తున్న సత్యనారాయణ గుప్తపై పోరాడుతున్నామన్నారు. తప్పుడు రికార్డులు సృష్టించి ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నాడన్నారు. మాకివలస భూములు సాగుచేస్తున్న ఆదివాసీలకు పట్టాలు మంజూరు చేయాలని, హక్కులు కల్పించాలని తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో ఈనెల 12న నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆదివాసీలు, విద్యార్థులు మేధావులు సంఘీభావంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎస్. షణ్ముఖరావు, జనసేన జిల్లా నాయకులు, ఎస్టీ మాకివలస గ్రామ ఆదివాసీలు పాపారావు, సూరపునాయుడు హరీష్, ఆదివాసీ జిల్లా నాయకులు శ్రీను, రామకృష్ణ, బాలకృష్ణ, సింహాచలం, మధు, గోవింద్, యర్రయ్య పాల్గొన్నారు.

## నేడు శాసనమండలి చైర్మన్ రాక

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు5(వార్త):**శాసనమండలి చైర్మన్ కొయ్య మోషేన్ రాజు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మంగళవారం పర్యటించనున్నారు. కవిటి మండలంలోని స్థానిక శాసనమండలి సభ్యులు నర్తు రామారావు స్వగృహానికి వస్తున్నట్టు మండలి చైర్మన్ కార్యాలయం పర్యటన వివరాలతో ప్రకటన విడుదల మంగళవారం ఉదయం 10 గంటలకు నర్తు రామారావు ఇంటికి చేరుకొని ఆయనతో సమావేశం కానున్నారు.

## సంఘాలు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలి

### మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి



**ఆమదాలవలస, ఆగస్టు 5 (వార్త):** మహిళా స్వయం శక్తి సంఘాలు తీసుకున్న రుణాలు వారి కుటుంబాలకు ఆదాయం వచ్చేలా, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి కోరారు. సోమవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని సంఘాలు పంచ సూత్రాలను పాటిస్తూ, ఏ గ్రేడ్ లో ఉండాలన్నారు. పొదుపు నిల్వల నుంచి సభ్యులు అవసరం మేరకు అప్పులు వాడుకొని సక్రమంగా తిరిగి చెల్లించాలన్నారు. సంఘంలో ఆర్థిక లావాదేవీలు అన్నింటిని పుస్తక నిర్వహణలో సభ్యులందరకు అర్థమైనట్లు రికార్డులు రాపించుకోవాలని సూచించారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా వాడుకున్న డబ్బుల నుంచి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ ఉమెన్ లీడ్ ఎంటర్ప్రైజెస్ స్థాపన కోసం సంఘాలలో సభ్యులు వ్యక్తిగతంగా బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చు అని తెలిపారు. తీసుకున్న రుణాలతో వస్తు తయారీ రంగంలో యూనిట్లను స్థాపించుకోవాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి రేణుక, కార్యదర్శి వేసమ్మ, ఉప కార్యదర్శి రోజాతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గిరిజనుడు మృతి

**మందస, ఆగస్టు5 (వార్త):**మందస మండలంలోని గిరిజన ప్రాంతమైన సాబకోట పంచాయతీ, భావనాపురం గ్రామానికి చెందిన సవర కామేసు(35) విద్యుత్ షాక్‌తో మరణించాడు. చీపి పంచాయతీలోని సవరరాజపురం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండగా, ఇదే వాహనానికి హెల్పర్‌గా కామేసు వెళ్లాడు. బయోమెట్రిక్ వేసే మిషన్ ఛార్జింగ్ పెట్టగా.. ఇదేసమయంలో వర్షం పడింది. ఛార్జింగ్ నిలిపివేసిన తరువాత కొంతసేపు ఆగాక మళ్లీ ఛార్జింగ్ పెట్టడానికి సన్నద్ధుడయ్యాడు. వర్షం పడడంతో తడిగా భూమి ఉండగా.. ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే పడిపోయాడు. దీంతో హుటాహుటిన అదే వాహనంపై బుడంబోకాలనీ పీహెచ్సీకి గిరిజనులు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు అందుబాటులో లేకపోవడంతో హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అప్పటికే కామేసు మరణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు.



## 119 మందికి ఉచిత కంటి పరీక్షలు

**సంతబొమ్మాళి, ఆగస్టు 5 (వార్త):** నౌపడ ప్రాంతంలో పేదలకు కంటిచూపు ఇచ్చేందుకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం సౌజన్యంతో నారాయణ కమలం శ్రేయోనిధి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సమక్షంలో సోమవారం 119మందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. 35 మందికి నేత్ర చికిత్స లకు ఎంపిక చేసి వారికి ఉచిత బస్సులో శ్రీకాకుళం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. నేత్ర వైద్యులు మాట్లాడుతూ కంటి రోగాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ నందిని, శంకర్ ఫౌండేషన్ క్యాంప్ కోఆర్డినేటర్ రామారావు, ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్ టి.శివ, ప్రసాద్, పారా మెడికల్ ఆప్తమాలిక్ ఆఫీసర్ ఎంఆర్కె దాస్, సీహెచ్ విజయనంద రాజా, వైకుంఠరావు, జై.కృష్ణారెడ్డి, ఆర్వీ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

**సంతబొమ్మాళి, ఆగస్టు5 (వార్త):** పుట్టిన ప్రతి బిడ్డ తల్లిపాల ద్వారానే ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ పీవో సీహెచ్ హైమవతి అన్నారు. సోమవారం ఆమె నౌపడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. నౌపడ సచివాలయం 1, 2 పరిధిలోని తల్లులకు అవగాహన కల్పించారు. తల్లి పాలల్లో అన్ని రకాల పోషక పదార్థాలు ఉంటాయన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని తెలిపారు. డబ్బా పాలు వద్దని అవగాహన కల్పించారు. బిడ్డకు రోజుకు 8 నుంచి 10సార్లు పాలు పట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషశ్రీ, పీహెచ్‌సీ వైద్యాధికారిణి నందిని, వైద్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు తోటపల్లి, నారాయణపురం..

# సాగునీరు విడుదల

**- రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, ఆగస్టు 5 (వార్త):** నారాయణ పురం, తోటపల్లి కుడి కాలువ ద్వారా పంట భూములకు ఈ నెల 6న సాగునీరు విడుదల చేయనున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని పెదపాడు రోడ్డులో సోమవరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం నారాయణ పురం, తోటపల్లి కాలువలకు సకాలంలో నీరు విడుదల చేయకపోవడంతో వేలాది మంది రైతులు తీవ్ర అవస్థలు పడ్డారని తెలిపారు. పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నా పట్టించుకోలేదని, పంటలకు నీరులేక.. ఏంచేయాలో తోచక దూర ప్రాంతాల నుంచి ఇంజన్లు పెట్టి అవస్థలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు అందక ఇబ్బందులు పడిన అన్నదాతల ప్రయోజనమే లక్ష్యంగా శివారు భూములకు సైతం నారాయణ పురం, తోటపల్లి కాలువల ద్వారా సాగునీరందించి రైతులు అవస్థలు తీరుస్తామన్నారు. ఇప్పటికే తోటపల్లి రిజర్వాయర్ నుండి సాగునీరు విడుదలకు చర్యలు తీసుకున్నామని వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం నియోజకవర్గ రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అనేక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే నారాయణపురం, తోటపల్లి సాగునీరు విడుదలకు సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని ఎమ్మెల్యే గుండు శంకర్ తెలిపారు. ఈ మేరకు జలవనరుల శాఖ నార్త్‌కోస్ట్ సీఈతో మాట్లాడామని మంగళవారం నాటికి సాగునీటి విడుదలకు నార్త్ కోస్ట్ సీఈ అంగీకరించారని తెలిపారు. రైతాంగం సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు.




### అధునాతన హంగులతో సుజుకి ఎవెన్యూస్ 125 ప్రారంభం

మంచి మైలేజ్‌తో పాటు, అధునాతన ఇంజన్, హార్డ్‌వేర్‌ను కలిగిన సుజుకి అవెనిస్ 125 కొత్త రంగుల్లో మార్కెట్‌లోకి విడుదలైందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. స్థానిక పెద్దపాడు రోడ్డులోని సుజుకి మోటర్ సైకిల్ షో రూమ్ లో న్యూ వేరియంట్‌తో లుక్ సుజుకి ఎవెన్యూస్ 125 సిసి తో ఐదు కలర్స్ తో కొత్త వాహనాలు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇప్పటికే మార్కెట్లో మార్కెట్లో సుజుకి ఎవెన్యూ వాహనాలు అందుబాటులో ఉన్నాయని అయితే కస్టమర్ల కోరిక మేరకు ఐదు రంగులలో అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ వాహనాలను కొనుగోలు చేసి మా వ్యాపార అభివృద్ధిని సహకరించాలని షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ అంధవరపు లక్ష్మణరావు కోరారు. స్కూటర్‌లోని ఫీచర్లలో బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, కాల్, ఎస్ ఎంఎస్, వాట్సాప్ హెచ్చరికలతో పాటు టర్న్-బై-టర్న్ నావిగేషన్ వంటి ఫీచర్లు ఉన్నాయని చెప్పారు. స్కూటర్ సైడ్-స్టాండ్ కట్-ఆఫ్, యుఎస్‌బీ ఛార్జింగ్ సాకెట్, కాంబి బ్రేకింగ్‌తో కూడా వస్తుంది. కార్యక్రమంలో కోరాడ రమేష్, షోరూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అధిక లోడ్లతో వాహనాలు.. ట్రాఫికర్

**జలుమూరు, ఆగస్టు 5 (వార్త):** స్థానిక రహదారులపై పట్టపగలు అధిక లోడ్లతో ప్రయాణం చేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, బేఖాతరు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంపై పలువురు ప్రయాణికులు ఆందోళన చేస్తున్నారు. కొన్ని ముఖ్య రోడ్లు చిన్నవిగా ఉన్నందున, అలాంటి ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికా రులు పరిశీలించి, పట్టపగలు భారీ వాహనాల రాకపోకలకు నియంత్రించాలని వారు కోరారు.

## భూములకు పుష్కలంగా సాగునీరు



**జలుమూరు, ఆగస్టు5 (వార్త):** ప్రస్తుతం వర్షాలు సరిగా లేకపోవ డంతో చల్లవానిపేట, లింగాలవలస, జలుమూరు ప్రాంతాల్లో వందలాది ఎకరాలకు ఎత్తిపోతల పథకం ద్వారా పుష్కలంగా సాగునీరందుతోంది. లిఫ్టు పరిసర కాలువలు పరిశుభ్రం చేసి శివారు భూముల సాగుకు సరిపడేలా నీరందిస్తు న్నారు. లింగాలవలస లిఫ్ట్ వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టి సాగు నీరందేలా కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు.

## వితంతు పింఛన్లపై అవగాహన



**పలాస, ఆగస్టు 5(వార్త):** పలాస లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, జూని యర్ సివిల్ జడ్జి యు.మాధురి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వితంతు పింఛన్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలాస, వజ్రపుకొత్తూరు ఎంపీడీవోలు మెట్ట వైకుంఠరావు, డి.తిరుమల, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జీఎంఎస్ అనిల్‌రాజు, సీనియర్ న్యాయ వాదులు బీకేఆర్ పట్నాయక్, కోత రజనికుమార్, జి.ప్రభాకర్, చిట్టిబాబు, కె.దేవరాజు, రవికుమార్, ఉషారాణి, మహిళలు పాల్గొన్నారు.

## తాళబద్రలో తల్లిపాల వారోత్సవాలు

**పలాస, ఆగస్టు 5(వార్త):** కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి తాళభద్రలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తాళబద్ర, జయరామచంద్రపురం, పెంటిభద్ర, తాళబద్ర-2 అంగన్వాడీ కేంద్రాల పరిధి లో కార్యకర్తలచే తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి సిబ్బంది ఎన్ శైలజ, ఆర్ కృష్ణవేణి, ఎస్.శాంతి, రమ తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**పలాస, ఆగస్టు 5 (వార్త):** రాష్ట్రంలో అమలు చేసిన విద్యారంగ సంస్కరణలతో విద్యా వ్యవస్థ అస్త వ్యస్తంగా మారిందని, ప్రభుత్వ పాఠ శాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సడలిపోతోందని, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని ఏపీ యునై టెడ్ టీచర్ ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవా రం వారు ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతిపత్రం అందజేశారు. జీవో 117 రద్దు చేయాలని, ప్రీప్రైమరీతో పాటు 1నుంచి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైస్కూల్‌లో రెండు మీడియంలను సమాంతరంగా కొనసా గించాలని, ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుంచి మినహాయించి, పని భారం తగ్గించాలని కోరారు. హైస్కూళ్లలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, ఒక కిలోమీటర్ పైబడి దూరం నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని, స్థానిక ప్రాంతాల పరి స్థితుల రీత్యా మధ్యాహ్న భోజన పథ కం మెనూ సవరించాలని పేర్కొ న్నారు. మున్సిపల్ ఉన్నత పాఠ శాలల్లో పోస్టులను అప్ గ్రేడ్ చేయా లని, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. మున్సిపల్‌టీచర్ల పీఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, గిరిజనప్రాంతాల్లో ప్లస్ టూ స్కూల్స్ ఏర్పాటు చేయాలని విన్న వించారు. గిరిజన సంక్షేమ పాఠ



శాలల్లో భాషా వలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని కోరా రు. కొవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మినిమమ్ టైం స్కేల్ ఉపాధ్యాయుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, ప్లస్ టూ పాఠ శాలల్లో పీజీటీ పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలలకు రావాల్సిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు, విద్యుత్ బిల్లు లను ప్రభుత్వమే చెల్లించాలని, వేసవి సెలవుల్లో నాడు-నేడు, ప్లస్ టూ తర గతులు నిర్వహించిన ఉపాధ్యాయు లకు సంపాదిత సెలవు మంజూరు చేయాలని కోరారు. వీటిపై సానుకూ లంగా స్పందించిన ఎమ్మెల్యే.. ఈ అంశాలను సీఎం చంద్రబాబు, విద్యా శాఖా మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తా నని చెప్పారు. ఆమెను కలిసినవారిలో పి.నాగేశ్వరరావు, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్‌వీ చలం, కార్యదర్శి కె.రామారావు, ఎల్.ఢిల్లీరావు, జి.మధు, పలాస అధ్యక్షుడు సిద్ధు, కార్యదర్శి ఎస్.వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.చిట్టిబాబు, జి.కోదండరావు, కె.జయరాం, జిల్లా కార్యదర్శి జి.రమేష్, మందస అధ్యక్ష , కార్యదర్శులు బి.జగదీశ్, డి.ఈశ్వర రావు, పి.జగన్మోహన్‌రావు, కొండల రావు, ఎం.రాము, డి.మాధవరావు, ఎస్.ప్రేమ్‌కుమార్, డి.ఈశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఎస్. రామారావు, సిహెచ్.చంద్రశేఖర్, టి.శ్రీనివాస్, టి.అప్పారావు, కె.పాపారావు, తదితరులున్నారు.



## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : కూన

**బూర్జ, ఆగస్టు 5 (వార్త):** విద్యాభివృద్ధిలో రాష్ట్రాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని ఆమ దాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకాన్ని డీఎస్సీ నోటిఫికేషన్‌పై పెట్టారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ చేపట్టామన్నారు. నాగావళి నదిలో పడవ ఏర్పాటు చేయాలని ఖండ్యాం విద్యార్థులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అనెపు రామకృష్ణ నాయుడు, పైడి సత్య ప్రసాద్, శ్రీరామనాయుడు, జగన్నాథం నాయుడు, సీత బాబు ప్రభాకర్, తహ సీల్దారు ఈశ్వరమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవోలు ధనంజయరావు, శ్యాంసుందరరావు, కళాశాల ప్రిన్సిపాల్ తవిటినాయుడు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413